**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**Telangana State Committee**

M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

తేది:20.09.2022

# వ్యాపారుల కోసమే దాన్య సేకరణ బాధ్యతనుండి కేంద్రం ఉపసంహారణ
# రైతులు, పేదలు తీవ్రంగా నష్టపోతారు

ఉపసంహారించుకున్న రైతు వ్యతిరేక నల్ల చట్టాల్లోని అంశాల ఆధారంగానే నేడు దాన్యం సేకరణ నుండి కేంద్రం వైదొలగాలని, ప్రయివేటు కార్పొరేట్లకు సేకరణకు అవకాశం కల్పిస్తూ వచ్చే సీజన్‌కు దీన్ని అమలులోకి తెస్తామని కేంద్ర పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రకటన చేయించి రాష్ట్రాలకు ఆదేశాలు పంపారు. రైతులతో పాటు, పేదల కడుపుకొట్టే ఈ దుర్మార్గపు చర్యలకు పూనుకోవద్దని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ అనాలోచిత చర్య వలన దేశంలో ఆహార దాన్యాలు అడుగుంటాయి. గత ఖరీప్, రబ్బీలో పూర్తిగా ఆహార దాన్యాన్ని కేంద్రం సేకరించలేదు. రాష్ట్రాలపై ఆంక్షలు విధించింది. దీంతో బియ్యం, గోదుమల ధరలు విపరీతంగా పెరిగాయి. నూకలు ఎగుమతి నిలుపుదల చేసి బియ్యం ఎగుమతులపై 20శాతం సుంకాలు పెంచారు. మద్దతు ధర రాక రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. బియ్యం గోదుమల ధరలు పెరిగి వినియోగదారులు, పేదలు ఆహార దాన్యాల మీద అధిక ఖర్చు పెట్టాల్సి వస్తుంది. మోడీ గారు ఎన్నికల ప్రణాళికలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని గొప్పలు చెప్పి గత ఎనిమిదేళ్ళుగా వారి నడ్డి విరుస్తున్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, సేద్యం ఖర్చులు విపరీతంగా పెంచారు. స్వామినదన్ కమిషన్ సిపారసులు అమలు ఊసేలేదు. వ్యవసాయ రంగ కార్పొరేటీకరణ కోసం తెచ్చిన మూడు నల్లచట్టాల పోరాటంలో 750 మంది రైతుల బలయ్యారు. మద్దతు ధర చట్టం తెస్తామని ప్రకటించి కొంతమంది వందిమాగదులతో కమిటీ వేసి తప్పించుకున్నారు.

కేంద్రం తన దాన్యం సేకరణ బాధ్యతల నుండి ఉపసంహారించుకుంటే దేశంలో బ్లాక్ మార్కెట్ జరిగి పేదలకు ఆహార దాన్యాలు గగనకుసమమవుతుంది. దాన్యం సేకరణకు ఇస్తామంటున్న 2శాతం ఖర్చులు ఏమాత్రం సరిపోవు. ఫలితంగా రాష్ట్రాలు కూడా భారమై సేకరణ నిలిపివేసే ప్రమాదముంది. ఈ చర్య వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెట్టి రైతాంగాన్ని దోచుకోవడానికే. ఈ ఉత్తర్వులు వెంటనే ఉపసంహారించుకుని, ఎంఎస్‌పీ చట్ట బద్దత చేసి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలే దాన్యాన్ని కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**

రాష్ట్ర కార్యదర్శి